జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

NIZAMABAD EDITION

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ 15 ఆదివారం, నవంబర్ 2026 సంపుటి:16 సంచిక :283 వెల:రూ.1/- పేజీలు : 08

RNI No. TELTEL/2010/35558



Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో పాల్గొన్న

రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి

- హెచ్ఐసీసీలో ఘనంగా భారత్ సమ్మిట్ 2026 ముగింపు కార్యక్రమం
- ప్రపంచ దేశాల ప్రతినిధులు, విధాన నిర్ణేతలతో ఆలోచనల మార్పిడి
- కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

02

వచ్చే ఏడాది కమ్మర్‌పల్లిలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) నవంబర్ 14:

వచ్చే ఏడాది కమ్మర్‌పల్లి వేదికగా జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తానని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శనివారం కమ్మర్‌పల్లి స్టేడియంలో నిర్వహించిన 12వ రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

స్టేడియం అభివృద్ధికి సహకారం

మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో నిర్మించిన కమ్మర్‌పల్లి స్టేడియం వల్లే రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ సాధ్యమైందన్నారు. స్టేడియానికి ప్రహరీ గోడ, నాణ్యమైన రహదారి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది జాతీయ స్థాయి పోటీల



నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు సహకరిస్తానని ప్రకటించారు.

వివరాలు 2లో

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత

పెన్షన్ పత్రాల పంపిణీ

హున్సా గ్రామంలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్ పత్రాలు అందజేత

సాలూర:

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సాలూర మండలంలోని హున్సా గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ పత్రాలను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

వివరాలు 2లో



సహకార సంఘాల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

చైర్మన్లుగా హన్మంత్ రెడ్డి, చిక్కెల లక్ష్మణ్ బాధ్యతల స్వీకరణ వితంతు పెన్షన్ల కరపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



02



02

సాఠాపూర్ గేట్ లో శ్రీ సాయి భారత్

పెట్రోల్ బంక్ ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

రూ.4.05 లక్షల అవినీతి ఆరోపణలు

కామారెడ్డి రూరల్ నవంబర్ 14(ప్రజాజ్యోతి)


కామారెడ్డి జిల్లాలో అవినీతి ఆరోపణలు కలకలం రేపాయి. ప్రజలకు సేవ చేయాల్సిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌పై అవినీతి ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. పాల్వంచ మండలం పరిధిపేట గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డిని రూ.4 లక్షల 5 వేల అవినీతి వ్యవహారానికి సంబంధించి మాచారెడ్డి పోలీసులు అరెస్ట్ చేశారు.

రూ.4,05,000 అవినీతి

వ్యవహారంలో పోలీసుల చర్యలు

పరిధిపేట గ్రామ సర్పంచ్‌గా ఉన్న జీడిపల్లి నరసింహారెడ్డి రూ.4.05 లక్షల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నరసింహారెడ్డిని అరెస్ట్ చేసి కామారెడ్డి జిల్లా మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.

మెజిస్ట్రేట్ ఎదుట హాజరు.. సబ్‌జైలుకు తరలింపు



పోలీసులు నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, అనంతరం సబ్‌జైలుకు తరలించారు.

గ్రామస్థాయి ప్రజాప్రతినిధిపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ అరెస్ట్ పరిధిపేటతో పాటు పరిసర గ్రామాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.ప్రజాధనం వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఎంత ముఖ్యమో ఈ ఘటన మరోసారి చర్చకు తెరలేపింది.



పరిధిపేట సర్పంచ్ అరెస్ట్ మాచారెడ్డి పోలీసుల కీలక చర్య.. మెజిస్ట్రేట్ ఎదుట హాజరు.. సబ్‌జైలుకు తరలింపు

మొదటిపేజీ తరువాయి

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత

పెన్షన్ పత్రాల పంపిణీ

హున్సా గ్రామంలో వితంతువులు, ఒంటరి మహిళలు,

దివ్యాంగులకు పింఛన్ పత్రాలు అందజేత

సాలూర:

అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సాలూర మండలంలోని హున్సా గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ పత్రాలను శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. పింఛన్లు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్కల్ శివకుమార్, బోధన్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీల శంకర్, ఉపసర్పంచ్ నగేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముర్గె శంకర్, మాజీ ఎంపీటీసీ మరిగే శివకుమార్, వార్డు సభ్యులు ముద్ద ఈర్వంత్ రావు, దేశాయ్ శంకర్, ప్రచండ దేవుబాయి, ఈరయప్ప మహారాజ్, వడ్డె గోవిందు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

సాఠాపూర్ గేట్ లో శ్రీ సాయి భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):

ఎడపల్లి మండలంలోని సాఠాపూర్ గేటు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి భారత్ పెట్రోల్ బంక్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యాజమాన్యం ఎమ్మెల్యేను, ఆయన కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికింది. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే కార్యక్రమానికి హాజరైన ఏఎంసీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులను యాజమాన్యం సత్కరించింది. కుటుంబ సభ్యులు బిల్లా మణిదీప్, బిల్లా మణితేజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హుందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, బోధన్ ఏఎంసీ చైర్మన్ నాగేశ్వరరావు, డైరెక్టర్ నాయుడు పోతన్న, సాలూర సొసైటీ చైర్మన్ అల్లే రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు, వక్కలపూడి కృష్ణారావు, తూము శరత్ రెడ్డి, కౌన్సిలర్ వేములపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ గాంధారి హనుమంత్ రెడ్డి, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్య నారాయణ చౌదరి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి నాగుల రాజు గౌడ్, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు మచ్చుకురి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, పెట్రోల్ బంక్ సిబ్బంది హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



మొదటిపేజీ తరువాయి

భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో పాల్గొన్న

రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి

కామారెడ్డి టౌన్ నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా నిర్వహించిన భారత్ సమ్మిట్ 2026 ముగింపు సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన ప్రముఖ ప్రతినిధులు, విధాన నిర్ణేతల సమక్షంలో జరిగిన ఈ ముగింపు కార్యక్రమం అంతర్జాతీయ స్థాయి చర్చలకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కూడా పాల్గొన్నారు.భవిష్యత్తు ప్రపంచానికి అవసరమైన మార్పులు, అభివృద్ధి దిశగా అనుసరించాల్సిన విధానాలు, వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం వంటి అంశాలపై సమ్మిట్‌లో ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల ప్రముఖులు ఒకే వేదికపై సమావేశమై తమ అనుభవాలను, ఆలోచనలను పరస్పరం పంచుకోవడం ఈ సదస్సు ప్రత్యేకతగా నిలిచింది.మెరుగైన భవిష్యత్తు



నిర్మాణానికి సమిష్టి కృషి, అంతర్జాతీయ సహకారం, సమర్థవంతమైన విధానాల రూపకల్పన అవసరమనే అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. వివిధ దేశాల ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చల్లో భాగస్వాములయ్యారు.భారత్ సమ్మిట్ 2026 ముగింపు



సమావేశంలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించింది. ప్రపంచ ప్రతినిధుల భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ సదస్సు అంతర్జాతీయ ఆలోచనల మార్పిడికి వేదికగా నిలిచింది.

మొదటిపేజీ తరువాయి

వచ్చే ఏడాది కమ్మర్‌పల్లిలో జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు



క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్

క్రీడాకారుల భవిష్యత్తుకు కేసీఆర్ ప్రభుత్వం విద్య, ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ కల్పించిందని గుర్తు చేశారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తే ఉన్నత విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధుల అంకితభావంతోనే గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవుతున్నారని ప్రశంసించారు.

ఓటమికి కుంగిపోవద్దు

క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనోధైర్యాన్ని ఇస్తాయని అన్నారు. జాతీయ స్థాయికి ఎంపిక కాకపోయినా నిరాశ చెందకుండా పట్టుదలతో సాధన కొనసాగించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలకు బాల్కొండ నియోజకవర్గం నిలయంగా మారిందని, క్రీడాకారుల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి సర్పంచ్ హరిక అశోక్, ఉప సర్పంచ్ అశోక్, ఆల్ ఇండియా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శోభన్, రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్, పీఈటీలు మల్లేష్ గౌడ్, భూషణ్, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

సహకార సంఘాల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం



ఎడపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):

మండలంలోని ఎడపల్లి, జానకంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం జానకంపేటలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా గాంధారి హన్మంత్ రెడ్డి, జానకంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా చిక్కెల లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు నూతన డైరెక్టర్లు కూడా ప్రమాణం చేశారు. జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కే. రమావతి నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వితంతు పెన్షన్ లబ్ధిదారులకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. సహకార సంఘాలు రైతులకు మరింత చేరువగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

నూతన డైరెక్టర్లు వీరే..

ఎడపల్లి, జానకంపేట సహకార సంఘాల నూతన పాలకవర్గాల్లో డైరెక్టర్లుగా కొండ్ర గంగామణి, కాట్నపల్లి రాజాగౌడ్, అయిటి సాయిరెడ్డి, పెద్దలు స్వరాజ్ గౌడ్, బాలాగౌడ్, శివరాం ప్రసాద్, టి. ధర్మారెడ్డి, దేరిడి లావణ్య, ఎర్ర అబ్బయ్య, ఎం. సుదర్శన్, ఉప్పు భాగీర్త గంగాధర్, జక్కం బాల్ లింగం, భారతి తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మానాల మోహన్ రెడ్డి, బోధన్ ఆర్డీవో విజయకుమారి, తహసీల్దార్ దత్తాద్రి, మండల అధ్యక్షుడు పులి శ్రీనివాసరావు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ చౌదరి, కృష్ణారావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈరంటి లింగం, సర్పంచ్లు





కందగట్ల రామ్ చందర్, పరిగె సాయిలు, సుంచనంకోట అనురాధ, ఉప సర్పంచులు కొమర స్వామి, నీలం కృష్ణ, మచ్చురి గంగాధర్, నాయకులు కొండ్ర సంజయ్, ఎండీ ఎజాస్, కృష్ణారెడ్డి, కొప్పుల చంద్రశేఖర్ రెడ్డి, తులసిగారి నరేందర్ రెడ్డి, గాండ్ల గంగాధర్, కొండ భరత్, ఎల్కి రవీందర్ రెడ్డి, మస్కట్ రాములు, నీలం నర్సింలు, బోదాస్ చిన్న నరసయ్య, కిషన్ గౌడ్, చిలుక రవికుమార్, నాగుల రాజాగౌడ్, మిద్ద చిన్నయ్య, తాళ్ల విజయకుమార్ గౌడ్, జహీరుద్దీన్, అశ్వక్, సుంచనకోట వరదగౌడ్, మోహన్, మక్త ఇర్ఫాన్, ఆకారం సాయిలు, షేక్ తాహెర్, లక్ష్మణ్, గౌస్ ఉద్దీన్, హోటల్ అశ్వక్, రైతులు, మహిళలు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భార్య చనిపోయినట్లు ఫేక్ సర్టిఫికేట్లు సృష్టించి ప్లాట్ అమ్మేసిన భర్త అరెస్ట్

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన మోసం

నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి.

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 14:

ఆర్మూర్ మండల కేంద్రంలోని భార్య బతికే ఉన్నప్పటికీ,ఆమె చనిపోయినట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి కోట్లాది విలువైన స్థలాన్ని అక్రమంగా విక్రయించిన ఘటన ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది.ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆర్మూర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి ఆర్మూర్ పెర్కిట్ ప్రాంతానికి చెందిన దేశాయిపేట రవికి 2017లో గీతాంజలితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (మోక్షిత్) కలడు. భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో గీతాంజలి తన కుమారుడితో కలిసి వేరుగా తల్లిగారి ఇంటి వద్ద ఉంటోంది.అయితే ఆర్మూర్ నగరంలోని కోటర్మూర్ ప్రాంతంలో సర్వే నంబర్ 212/అ, 212/ఆ, లేఅవుట్ ప్లాట్ నంబర్ 4 లో భార్య గీతాంజలి పేరు మీద ఉన్న సుమారు 267 గజాల స్థలాన్ని ఎలాగైనా కాజేయాలని రవి పథకం పన్నాడు. తాను ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తుండటంతో, ఆ అనుభసంతో తన ఆఫీసు కంప్యూటర్‌లోనే భార్య గీతాంజలి చనిపోయినట్లు ఫేక్ డెత్ సర్టిఫికెట్ సృష్టించాడు.అంతటితో ఆగకుండా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో భార్య చనిపోయినట్టు మరణ వాంగ్మూల ధ్రువీకరణ పత్రాలు,



తద్వారా అప్పటి ఎమ్మార్వో కార్యాలయం నుండి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొందాడు. ఇద్దరిని సాక్షులుగా పెట్టి, భార్య పేరు మీద ఉన్న ఆ ప్లాటును 2025లో తన తల్లి లక్ష్మీబాయి పేరిట ఆర్మూర్ సబ్-రిజిస్టర్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ చేయించాడు.ఆ తర్వాత ఆ స్థలాన్ని మరొకరికి రూ. 15 లక్షలకు సేల్ డీడ్ రూపంలో అమ్మేశాడు. అంతేకాకుండా, ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ పొందే ఉద్దేశంతోనూ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది.ఈ మోసానికి పాల్పడిన నిందితుడు దేశాయిపేట రవి (తండ్రి పేరు: శంకర్‌ప్ప, వయసు: 45 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్, నివాసం: పెర్కిట్, ఆర్మూర్) ను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో పోలీసులు మీడియాకు ప్రెస్ నోట్‌ను ప్రదర్శించి వివరాలు వివరించారు.

కోటల్ పల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

కోటల్ పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను చిన్నారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విద్య, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బచ్చగారి గోపాల్, వార్డు సభ్యులు కల్లూరి గంగయ్య, బచ్చగారి రమేష్, జొనకంటి బాలయ్య, అకుల గీత, లింగం, జొనకంటి లత లింగం, గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకరపు దేవలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సురేఖ, రాజలింగం, కల్లూరి రాజయ్య, అకుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బాల్కొండ వాసులకు అత్యంత గౌరవం

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 14:

ఉమ్మడి జిల్లా నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల ప్రజా స్వామ్య మానవ హక్కుల కౌన్సిల్, సమాచార చట్టానికి వివిధ ప్రాంతాలకు బాధ్యులని నియమించడం జరిగిందని ఉమ్మడి జిల్లాల ప్రజా స్వామ్య మానవ హక్కుల కౌన్సిల్, సమాచార చట్టాశీ(ఆర్. టి. ఐ) అధ్యక్షులు,ఉపాధ్యక్షులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు, డాక్టర్ పవన్ కుమార్ శనివారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలలో పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లాలో మానవ హక్కులకోసం అలాగే సమాచార హక్కు చట్టం పరిధిలో ప్రజా సమస్యలపై స్పందించే నిస్వార్థులని గుర్తించడం జరిగిందని వారు వివరించారు.ఉమ్మడి జిల్లా లోని వివిధ అసెంబ్లీ నియోజక వర్గలతో పాటు మండలాలకు నియామకాలు పొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి, కామారెడ్డి జిల్లా కేంద్రం అధ్యక్షులుగా రాజ్ కుమార్(కామారెడ్డి)ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా లింగం,(లింగం పేట్)మద్నూరు బిచ్కుంద అధ్యక్షులుగా రమేష్,(బిచ్ కొండ)బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్,(బోధన్)ఉమ్మడి నిజామాబాదు జిల్లా కార్యవర్గ సభ్యులుగా జంగము జగదేశ్వర్ (బాల్కొండ)బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు గా కాలరవి(బాల్కొండ),కమ్మర్పల్లి మోర్తాడ్ మండలాలకు అధ్యక్షులుగా కుండ శేఖర్ (పాలెం), బాల్కొండ మండల అధ్యక్షులుగా తోటనవీన్ (బాల్కొండ) నియమించడం జరిగిందని వారు వివరించారు.ఈ సందర్భంగా నర్సింగ్ రావు, పవన్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లోని మనవ హక్కుల సంరక్షణ తో పాటు వివిధ కార్యాలయాల్లో పౌర హక్కుల సమాచారం కోరేందుకు ఆర్టిఐ చట్టం పరిధిలో సమాచారం కోరాలని ఈ సందర్భంగా నియామశీ పొందిన బాధ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా కామారెడ్డి రెండు జిల్లాల స్థాయి ఒకరోజు సెమినార్ ను నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఇందులో నియామకం పొందిన బాధ్యులు తమ బాధ్యతలపై సెమినర్ లో వివరించడం జరుగుతుందని,ఈ సెమినార్ లో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు శ్రీనివాసరావు గారు తో పాటు ఇతర అధికారులతో పాటు



హైకోర్టు న్యాయవాదులు పాల్గొనచున్నారని నర్సింగ్ రావు పవన్ కుమార్ వివరించారు.

బాలల సంక్షేమమే లక్ష్యం

బీర్కూర్‌లో బాలల గ్రామసభ నిర్వహణ

బీర్కూర్, నవంబర్ 14(ప్రజాజ్యోతి):

బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా బీర్కూర్ మండల కేంద్రంలో శనివారం బాలల గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో బాలల సమస్యలు, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మతేజ, గ్రామ కార్యదర్శి గంగారాం మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాలలకు పోషకాహారం అందించడం, బాలలపై హింస నివారణ, హక్కుల పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.గ్రామసభలో బాలలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు పలు అభివృద్ధి పనులను నమోదు చేశారు. బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగారాం, వెటర్నరీ డాక్టర్ బండి విజయ్, ఉపసర్పంచ్ పరమేష్ పంతులు, వార్డు సభ్యులు భాస్కర్, షేక్ నవాజ్ ఖాన్, నర్సోజీ, మధు, హైమద్, మాజీ సర్పంచ్ సానేపు గంగారాం, మాజీ ఎంపీపీ రఘు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రఫీ, సత్యకిరణ్, మేకల విట్టల్ , శశికాంత్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణంలో రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా

ఈ నెల 16వ తేదీ నుంచి నూతన విధానం అమలు

బోధన్:



పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు కీలక సమాచారం అందించారు. ఎలినో ప్రభావంతో నీటి మట్టం తగ్గడం, మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ఈ నెల 16వ తేదీ సోమవారం నుంచి బోధన్ మున్సిపాలిటీ పరిధిలో రోజు విడిచి రోజు తాగునీటిని సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు వార్డుల వారీగా ప్రత్యేక షెడ్యూల్ రూపొందించి నీటి సరఫరా చేపట్టనున్నట్లు తెలిపారు. నీటి కొరత దృష్ట్యా పట్టణ ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మున్సిపల్ కుళాయిలకు బూస్టింగ్ మోటార్లు బిగిస్తే జరిమానాలు విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

దీపావళి సెలవుల నేపథ్యంలో రేషన్ బియ్యం పంపిణీ గడువు పొడిగింపు

నవంబర్ 17 వరకు రేషన్ బియ్యం పంపిణీ

కామారెడ్డి రూరల్ నవంబర్ 14 ప్రజా జ్యోతి

కామారెడ్డి జిల్లా నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు జరగాల్సిన రేషన్ బియ్యం పంపిణీ గడువును దీపావళి సెలవుల నేపథ్యంలో ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు.దీపావళి పండుగ సెలవుల కారణంగా రేషన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రేషన్ కార్డుదారులు నవంబర్ 17వ తేదీలోగా తమకు కేటాయించిన రేషన్ దుకాణాల ద్వారా బియ్యం తీసుకోవాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



శబ్దిపూర్‌లో ఘనంగా బాలల గ్రామసభ

- చిన్నారుల హక్కులు, సంక్షేమంపై చర్చ!

బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహణ..

పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల హక్కులు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం, భద్రతతో పాటు వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ గ్రామసభలో చర్చించారు. బాలల భాగస్వామ్యంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, ఉప సర్పంచ్ నర్సింలు సెక్రటరీ లింగం పాల్గొని బాలల గ్రామసభకు అధ్యక్షత వహించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, పౌష్టికాహారం అందించడంతో పాటు వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామస్థాయిలో కృషి చేయాలని సూచించారు.బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక గ్రామసభలో విద్యార్థుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామంలోని పిల్లల సమస్యలు, పాఠశాలల్లో విద్యా సౌకర్యాలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, బాలల ఆరోగ్యం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు ఆర్. గంగమణి, లక్ష్మి, స్వామి, బాబవ్వ, గరిగే రాజగౌడ్, పాస్తాం యాదమ్మ, బాలగౌడ్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వనమాల, భాగ్యలక్ష్మి, విద్యార్థులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణకు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాలల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి బాటలు వేయడమే బాలల గ్రామసభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి బాల గ్రామసభలు దోహదం

నర్సన్నపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామంలో శనివారం బాల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, భద్రత వంటి అంశాలపై చర్చించారు. బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాసముల్ల రవి, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల బృందం, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, ఆశా వర్కర్లు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఘనంగా బాలల దినోత్సవం

ధర్పల్లి (ప్రజా జ్యోతి) నవంబర్ 14

మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో శనివారం రోజు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అందులో మన భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని చాటే విధంగా విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో విద్యార్థుల తల్లుల కొరకు ప్రత్యేకంగా మదర్స్ మీట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు నేషనల్ ట్రైనర్ డాక్టర్ అంకంపల్లి నీరజ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవలసిన బాధ్యతను వివరించారు అలాగే చిన్నపిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజెశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లాడి శ్రీకాంత్ వైస్ ప్రిన్సిపల్ ప్రశాంత్ గౌడ్ డైరెక్టర్స్ మహేష్ హెడ్ మిసెస్ సాధన స్పందన పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





తిమ్మక్ పల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చిన్నారుల సందడితో పండుగ వాతావరణం..

వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు, చిన్నారుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, శ్రీనివాస్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు కార్యకర్తలు, గ్రామంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.



బాలల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యం

గర్గుల్ గ్రామ సభలో బాలల సంక్షేమం, విద్యాభివృద్ధిపై ప్రత్యేక చర్చ

బాలల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహణ..

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. చిన్నారులకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో ప్రాధాన్యతనిచ్చారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, ఉప సర్పంచ్ గుంటికాడి ప్రవీణ్ హాజరయ్యారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శోభ, జీపీఓ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్న పాలకవర్గ సభ్యులు: ఉప సర్పంచ్ గుంటికాడి ప్రవీణ్‌తో పాటు వార్డు సభ్యులు రుద్రబోయిన స్వామి, విట్టల్ శ్రీనివాస్, కొలిమి రాజేష్ రెడ్డి, దుమల అనూష, నరేష్ రెడ్డి, టం టం లింబావ్వ, నిమ్మ ఎల్లవ్వ, టం టం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. బాలల అభ్యున్నతికి గ్రామస్థాయి నుంచే సమష్టి కృషి అవసరమని ఈ గ్రామ సభ చాటిచెప్పింది.



పెండింగ్ వేతనాలు చెల్లించాలని గీత కార్మికుల ఆందోళన

ముస్తేదార్ ప్రభాకర్ గౌడ్‌పై పోలీసులకు ఫిర్యాదు

బోధన్:

తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలు చెల్లించకుండా ముస్తేదార్ ప్రభాకర్ గౌడ్ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ గీత కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు గీత కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్మికులు బోధన్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. బోధన్ పట్టణంలో వందలాది కుటుంబాలు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని, తమకు న్యాయంగా రావాల్సిన వేతనాలను సకాలంలో చెల్లించకుండా ముస్తేదార్ ప్రభాకర్ గౌడ్ తప్పించుకు తిరుగుతున్నారని ఆరోపించారు. కార్మికులను అడ్డం పెట్టుకొని వ్యాపారం నిర్వహిస్తూ కోట్లాది రూపాయల లాభాలు ఆర్జించిన ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వేతనాలు అందకపోవడంతో దసరా, దీపావళి వంటి పండుగలను సైతం సంతోషంగా జరుపుకోలేక తమ కుటుంబాలను పోషించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ కార్మిక సంఘం నాయకుడు తీస్మార్ ఖాన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు.



కల్లీ కల్లుకు కళ్లెం ఎప్పుడు?

పోచారంలో తయారీ..

దామరంచలో విక్రయాలు!

కేసులు నమోదైనా ఆగని కల్లీ కల్లు వ్యాపారం

తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం: ఎక్సైజ్ సీఐ లావణ్య సంధ్య

బీర్కూర్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):

కల్లీ కల్లు వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కల్లీ కల్లు సేవించి పలువురు అనారోగ్యం బారిన పడుతున్నప్పటికీ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒక మండలంలో తయారైన కల్లీ కల్లును మరో మండలానికి తరలించి విక్రయిస్తున్న వ్యవహారం తాజాగా బీర్కూర్ మండలంలో చర్చనీయాంశంగా మారింది.

పోచారంలో తయారీ.. దామరంచకు సరఫరా!

బాన్సువాడ మండలం పోచారం గ్రామంలో విజయ్ గౌడ్ అనే వ్యక్తి కృత్రిమ కల్లు తయారు చేసి బీర్కూర్ మండలం దామరంచ గ్రామానికి సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల దామరంచ గ్రామంలో కల్లీ కల్లు విక్రయాలపై నార్కోటిక్ పోలీసులు, బీర్కూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లులో మత్తు పదార్థాలు ఉన్నట్లు విచారణలో వెల్లడైందని సమాచారం. ఈ ఘటనకు సంబంధించి రవీందర్ గౌడ్, పండరి గౌడ్, విజయ్ గౌడ్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఇద్దరు పోలీసులకు పట్టుబడగా, కల్లీ కల్లు తయారీదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్ గౌడ్ మాత్రం పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నట్లు సమాచారం.

కేసులు నమోదైనా.. కొనసాగుతున్న వ్యాపారం!

కల్లీ కల్లు విక్రయాలపై కేసులు నమోదైనప్పటికీ



దామరంచ గ్రామంలో కల్లు దుకాణం యథావిధిగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ కల్లీ కల్లు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, వ్యాపారం కొనసాగుతుండటంపై స్థానికంగా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
అధికార పార్టీకి చెందిన ఓ కీలక నేత అండదండలు ఉండటంతోనే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారిక ధ్రువీకరణ లేదు.

తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

పోచారం గ్రామంలో తయారైన కృత్రిమ కల్లు దామరంచ గ్రామానికి సరఫరా అవుతున్న విషయాన్ని బాన్సువాడ ఎక్సైజ్ సీఐ లావణ్య సంధ్య దృష్టికి తీసుకెళ్లగా, దామరంచ కల్లు దుకాణంపై నార్కోటిక్ పోలీసులు దాడి చేశారని, అది తమ శాఖ పరిధిలోకి రాదని ఆమె వివరించినట్లు తెలిసింది.



పోచారం నుంచి దామరంచకు కల్లీ కల్లు సరఫరా అవుతున్న విషయం తమ దృష్టికి రాలేదని, ఒకవేళ అలాంటి సమాచారం అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని సీఐ లావణ్య సంధ్య వెల్లడించారు.

ఎక్సైజ్ శాఖ నిఘా ఎక్కడ?

ఒక మండలంలో తయారైన కల్లీ కల్లును మరో మండలానికి తరలించి విక్రయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ నిఘా వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కల్లీ కల్లు తయారీ, రవాణా, విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్లీ కల్లు వ్యాపారానికి అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన డీఎస్పీ

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 14

లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు చెప్పకూడదని,అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.యువత గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దీపక్ కుమార్, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్‌తో పాటు పలువురు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కల్దుర్కి సహకార సంఘంలో ఘనంగా సహకార వారోత్సవాలు

- రైతులకు అన్ని రకాల సేవలు అందించడమే సహకార సంఘాల లక్ష్యం - చైర్మన్ గింజుపల్లి శరత్

బోధన్:



రైతుల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా సహకార సంఘాలు నిరంతరం సేవలు అందిస్తున్నాయని కల్దుర్కి సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్ అన్నారు.బోధన్ మండలంలోని కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో శనివారం సహకార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్ సహకార జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు అన్ని వేళలా అవసరమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు వివిధ రకాల రుణాలను అందిస్తున్నామని తెలిపారు. అలాగే రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని విధాలుగా సహకార సంఘం సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ప్రకాష్ పటేల్, మాధవరావు, హన్మబాయి రాము, పర్వయ్య, కల్దుర్కి సర్పంచ్ నరేందర్ రెడ్డి, రాంపూర్ సర్పంచ్ డోల సాయికుమార్, సంఘ కార్యదర్శి శ్రీనివాస్ చారి, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులుగా మారిన కేజీబీవీ విద్యార్థినులు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నంబర్ 14

లింగంపేట్ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగంపేట్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమాలు మరియు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థినులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల పాత్రను సమర్థవంతంగా పోషిస్తూ ఎంతో ఉత్సాహంగా తమ ప్రతిభను చాటుకున్నారు.అనంతరం విద్యార్థినులే ఉపాధ్యాయులుగా స్టాఫ్ మీటింగ్ నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా సాగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వాసంతి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినులను అభినందించి, ప్రోత్సహించారు.



ఆర్.కె. పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 14

లింగంపేట్ మండలంలోని ఆర్కే పబ్లిక్ స్కూల్లో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని, ప్రాంగణంలో బాలల దినోత్సవ (జష్ణఅశ్రీనతీవఅ'ం ఱుఎ) వేడుకలను అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వేదికపై చాచా నెహ్రూ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు రంగురంగుల సంప్రదాయ మరియు ఆధునిక దుస్తులలో ముస్తాబై ఆకట్టుకున్నారు.ముఖ్యంగా జాతీయ జెండా రంగుల దుస్తులు ధరించిన విద్యార్థినులు, అందమైన ప్రాకులు మరియు లెహంగాలలో మెరిసిపోతూ చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "నేటి బాలలే రేపటి పౌరులు" అన్న నెహ్రూ గారి ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, చదువుతో పాటు ఆటపాటలు, సాంస్కృతిక రంగాలలో కూడా రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలువేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ, హెచ్ఎం మమత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనారు.



వివేకవర్ధిని పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి, నంబర్ 14



వివేకవర్ధిని పాఠశాలలో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేదికపై జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రత్యేక ఆకర్షణ: ఒక విద్యార్థి నెహ్రూజీని పోలి ఉండే తెల్లని దుస్తులు మరియు గాంధీ టోపీ ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఉపాధ్యాయులు,విద్యార్థినులు సాంప్రదాయచీరకట్టులో ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో చిన్న భారతీయ జెండాలు మరియు ప్రత్యేక వాల్ పోస్టర్లతో అందంగా అలంకరించారు. చిన్నారుల కేరింతలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ, హెచ్ఎం వేద,ఉపాధ్యాయునిలు,విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన రెంజల్ మండల సర్పంచుల ఫోరం

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న

తోటి సర్పంచ్‌కు రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం

రెంజల్:

ఆపదలో ఉన్న తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచి రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న కిసాన్ తండా గ్రామ సర్పంచ్ విజయ్‌ను రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యులు పరామర్శించారు. విజయ్ వైద్య చికిత్సకు అధిక ఖర్చులు అవుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి రెంజల్ మండల సర్పంచుల ఫోరం తరఫున రూ.1,50,000 (లక్షా యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి సహాయం అవసరమైనా తమ వంతు సహకారం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.అదేవిధంగా జిల్లా సర్పంచుల ఫోరం సభ్యులతో మాట్లాడి వారి తరఫున కూడా మరింత ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న తోటి సర్పంచ్‌కు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యుల సేవా దృక్పథంపై పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు.



ఫతేపూర్‌లో వ్యవసాయ బోరు బావుల విద్యుత్ వైర్ల చోరీ

20 నుంచి 30 బోరు బావులకు సంబంధించిన

వైర్లు అపహరణ.. రూ.1.70 లక్షల మేర నష్టం

సాలూర:

మండలంలోని ఫతేపూర్ గ్రామ వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ వైర్ల చోరీ ఘటన కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ బోరు బావులకు సంబంధించిన విద్యుత్ కేబుల్ వైర్లతో పాటు విలువైన కాపర్ వైర్లను సైతం కట్ చేసి అపహరించారు.శుక్రవారం వరకు యథావిధిగా పనిచేసిన బోరు బావులు శనివారం ఉదయం నీటిని తోడకపోవడంతో అనుమానం వచ్చిన రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి పరిశీలించారు. ఈ క్రమంలో పలు బోరు బావుల వద్ద విద్యుత్ వైర్లు కట్ చేసి ఉండటాన్ని గుర్తించారు. సుమారు 20 నుంచి 30 బోరు బావులకు సంబంధించిన దాదాపు క్వింటాల్ విద్యుత్ వైర్లు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. చోరీకి గురైన వైర్ల విలువ సుమారు రూ.1.70 లక్షలు ఉంటుందని గ్రామ సర్పంచ్ నూర్ అహ్మద్ వెల్లడించారు. తిరిగి బోరు బావులకు కొత్త విద్యుత్ వైర్లు ఏర్పాటు చేసేందుకు మరో రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ చోరీ ఘటన మరింత ఆర్థిక భారంగా మారిందని వాపోయారు. సంబంధిత అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా ఏర్పాటు చేయడంతో పాటు చోరీకి గురైన వైర్ల నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.



మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 14

లింగంపేట్ మండలంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర, దేశ ప్రధానమంత్రిగా దేశాభివృద్ధికి అందించిన సేవలను వివరించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాంగోపాల్, సంతోష్, చందర్, శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట్ మండలంలో పార్టీలో చేరిన యువ నాయకులు

ప్రజా జ్యోతి,లింగంపేట్ నవంబర్ 14

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో, లింగంపేట్ మండలం నెట్లల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన యువ నాయకులు మున్నూరి సాయిబాబా, పెండ్లి విఠల్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల సాయిరాం, జిల్లా యువజన అధ్యక్షుడు జైల్ సింగ్, సావిత్రి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



సాలూరలో ఘనంగా సహకార వారోత్సవాలు

రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు విశేష సేవలు

అందిస్తున్నాయి - చైర్మన్ అల్లె రమేష్

సాలూర:

రైతుల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా సహకార సంఘాలు విశేష సేవలు అందిస్తున్నాయని సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లె రమేష్ అన్నారు. సహకార సంఘాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం సాలూర సహకార సంఘం కార్యాలయ ఆవరణలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం చైర్మన్ అల్లె రమేష్ సహకార జెండాను ఆవిష్కరించి, సహకార గీతాన్ని ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి వారోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లె రమేష్ మాట్లాడుతూ.. సహకార వ్యవస్థ రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, పంట రుణాలు అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. సహకార సంఘాల అభివృద్ధి పాలకవర్గం కృషితో పాటు రైతులు, సంఘ సభ్యుల సమిష్టి సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు నాగేశ్వరరావు, గౌస్, వహీద్, నరేష్, కాసరెల్లి శివరాజ్, లాలయ్య, మామిడి విజయలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ గంటే లక్ష్మణ్, శివాలయ కమిటీ చైర్మన్ లోక లక్ష్మణ్, హనుమాన్ కమిటీ చైర్మన్ అల్లె శంకర్, సాలూర క్యాంపు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు సొక్కం రవి, బచ్చు సాయిలు, గంగయ్య, నాగురావు, కల్లూరి భాస్కర్, సంఘ పాలకవర్గ సభ్యులు, రైతులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు

బాల్కొండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 14 :

బోదేపల్లి గ్రామంలోని దుబ్బ అంగన్వాడీ కేంద్రంలో జన జాతీయ గౌరవ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు,అంగన్వాడీ కార్యకర్తలు సునీత, అయ్యమ్మ, రాజిని పాల్గొన్నారు.అలాగే బాలింతలు,గర్భిణులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

భారత దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ

జయంతి కార్యక్రమాలు ఆర్మూర్ లో నిర్వహించారు

ఆర్మూర్ (ప్రజా జ్యోతి) నవంబర్ 14 :

భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబాగౌడ్ ఆధ్వర్యంలో అశోక్ నగర్ లోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విదేశాంగ విధానంలో సోషలిజం వైపు మొగ్గుచూపి రష్యాతో మైత్రి కి ప్రాధాన్యం ఇచ్చారు చైనాతో పంచశీల ఒప్పందం అలీన విధానం ప్రారంభించిన వారిలో ప్రసిద్ధిగాంచారు. అంతేకాకుండా పంచవర్ష ప్రణాళికను ప్రారంభించి దేశం ఆర్థికంగా ముందుకు వెళ్లేందుకు ఎంతగానో దోహదం చేశారు. ప్రధానమంత్రిగా అనుసరించిన విధానము మన దేశం ఆర్థికంగా బలపడటానికి పునాదులు వేశాయి ఆయన ముందుచూపు దార్శనిక విధానం వల్లనే ఇవి సాధ్యమయ్యాయని తెలిపారు.



రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఆరు రోజుల ఆక్యుప్రెషర్,సూజోక్ థెరపీ శిబిరం

ఆర్మూర్, (ప్రజా జ్యోతి) నవంబర్ 14:

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షులు శ్రీ వన్నెల్ దేవి రాము గారి అధ్యక్షతన ఆరు రోజుల పాటు ఆక్యుప్రెషర్ మరియు సూజోక్ థెరపీ శిబిరం 2026 నవంబర్ 14వ తేదీ శనివారం నుండి నవంబర్ 19వ తేదీ గురువారం వరకు రోటరీ భవన్, ఆర్మూర్‌లో నిర్వహించబడుతుంది.ఈ శిబిరానికి రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్‌పూర్ నుంచి విచ్చేసిన డాక్టర్ ఆర్కే శర్మ మరియు వారి బృందం చికిత్స అందిస్తున్నారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు చికిత్సఅందించబడుతుంది. ఈ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గోనే లహరి--రఘు, 3వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి యామాద్రి కవిత--భాస్కర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ వన్నెల్ దేవి రాము గారు, కార్యదర్శి కాశ శ్రీకాంత్,కోశాధికారి రాస ఆనంద్, పాల్గొన్నారు. అలాగే గౌరవ రోటరీ సభ్యులు గోనే దామోదర్, విజయసారథి, పుష్పాకర్ రావు, చరణ్ రెడ్డి గారు, దాసరి సునీల్ కుమార్,విద్యా గోపి, కృష్ణ,మంచిర్యాల సురేష్, ఖాందేశ్ సత్యం, గంగామోహన్ చక్రు,జిట్టా మారుతి పాల్గొన్నారు. శిబిరం మొదటి రోజున 27 మంది రోగులకు చికిత్స అందించడం జరిగింది. కావున ఆర్మూర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఆరు రోజుల శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని చికిత్స పొందవలసిందిగా రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ తరఫున మనవి చేస్తున్నాము.





బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించిన గంగారం తాండ సర్పంచ్

ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో బాలల దినోత్సవం అన్ని పురస్కరించుకొని శనివారం బాలల దినోత్సవం ప్రభుత్వ పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు సాధన ఎన్జీవో ప్రతినిధి ఎస్ వినేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీత దిలీప్ మాట్లాడుతూ పిల్లలు దేవునితో సమానం అని పెద్దలు చెప్పిన మాటను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఆమె అన్నారు బాల్యం అనేది జీవితంలో ఎంతో మధురమైన దశ అని పిల్లలు చదువుతోపాటు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొంటూ సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. పిల్లల ఆనందం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధూమ అంగన్వాడి టీచర్ శారదా తదితరులు పాల్గొన్నారు



బాలల హక్కుల పరిరక్షణకు బాల గ్రామసభలు కీలకం!

- గూడెం గ్రామంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

- బాల గ్రామసభ నిర్వహణ

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

బాలల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, విద్యా, ఆరోగ్య రంగాల్లో చిన్నారుల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో బాల గ్రామసభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, చిన్నారులు, గ్రామ ప్రజల సమక్షంలో బాలల అభివృద్ధి, వారి హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించగా, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి సంగీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, గ్రామ సంఘం సీఏలు, సత్యనారాయణ గౌడ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలల సంక్షేమానికి గ్రామస్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామసభ వేదికగా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని, పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా వివరించారు. బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడమే బాల గ్రామసభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ బాల గ్రామసభలో పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు, వివిధ శాఖల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



తెలంగాణ నీళ్ల విద్యాసాగర్ రావు సేవలు చిరస్మరణీయం

ఆయన ఆశయాలను నేటి పాలకులు కొనసాగించాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్

ఆర్మూర్, (ప్రజా జ్యోతి)

నవంబర్ 14:

నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్ ఆధ్వర్యంలో నందిపేట్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ నీళ్ల సారుగా పేరుగాంచిన సాగునీటి రంగ నిపుణులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, తెలంగాణ ఉద్యమకారుడు ఆర్. విద్యాసాగర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి రంగంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

తెలంగాణకు జరిగిన నీటి అన్యాయాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు

ఆర్. విద్యాసాగర్ రావు రచించిన నీళ్లు – – నిజాలు వంటి పుస్తకాలు తెలంగాణ ప్రాంతానికి సాగునీటి రంగంలో జరిగిన అన్యాయాలను స్పష్టంగా వివరించాయని మచ్చర్ల సాగర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇరువైపులా కృష్ణా, గోదావరి వంటి జీవనదులు ప్రవహిస్తున్నప్పటికీ, ఈ ప్రాంతం సాగునీటికి ఎందుకు నోచుకోలేకపోయిందో, అప్పటి పాలకులు తెలంగాణకు ఏ విధంగా అన్యాయం చేశారో సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. దక్కన్ పీఠభూమిలో ఎత్తైన ప్రాంతంలో ఉన్న తెలంగాణకు కృష్ణా, గోదావరి నదుల నుంచి నీటిని అందించాలంటే లిఫ్ట్ ఇరిగేషన్, ఎత్తిపోతల పథకాలే ప్రధాన మార్గమని ఆయన బలంగా విశ్వసించేవారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎత్తిపోతల పథకాల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించాలన్నది ఆయన ఆశయమని తెలిపారు.ఆర్. విద్యాసాగర్ రావు వివరించిన నీటి లెక్కలు, తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఆయన చేసిన విశ్లేషణలు తెలంగాణ ఉద్యమంలో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు దోహదపడ్డాయని, కేసీఆర్ వంటి నాయకులు తెలంగాణకు



జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమాన్ని బలోపేతం చేశారని పేర్కొన్నారు.

ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేయడం తెలంగాణ రైతులకు అన్యాయం

నేటి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం చేస్తూ, సాగునీటి ప్రయోజనాలకు విఘాతం కలిగించడం తెలంగాణ రైతులకు తీరని అన్యాయమని మచ్చర్ల సాగర్ విమర్శించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తెలంగాణ ప్రజలు ఈ అన్యాయాన్ని క్షమించరని అన్నారు.ఆర్. విద్యాసాగర్ రావు వంటి మహనీయులు నేటి తరానికి ఆదర్శమని, తెలంగాణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని మచ్చర్ల సాగర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉద్యమ నాయకులు,మాజీ ఎంపీటీసీ బాలగంగాధర్, మాజీ సర్పంచులు రామారావు,నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ భరత్, సీనియర్ నాయకులు సుభాష్,దారం సురేష్, మైనార్టీ నాయకులు పాషా, యువ నాయకులు నరేష్, తాటికాయల సాగర్, రాజేశ్వర్, ఉమ్మెడ అశోక్, దర్వాడి అశోక్, ప్రభాకర్, రాజేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి

ఎదుట కార్మికుల ధర్నా

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :

నిజామాబాద్ జిజిహెచ్ హాస్పిటల్ ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఆస్పత్రి సూపరింటెండ్, ప్రిన్సిపల్,డిఎంఈ, వైద్యశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రికి అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించారు. ఫలితం లేకపోవడంతో ఈ నెల 12 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్మికుల వేతన ఒప్పందం ముగిసి సంవత్సరం పూర్తవుతున్న నూతన టెండర్లు వేసి కార్మికుల సంఖ్యను, కార్మికుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని వీటితోపాటు నిజామాబాద్ జిజిహెచ్ ను వెయ్యి పడకలకు పెంచాలని, కార్మికులకు జాతీయ పండుగ ఆర్థిక సెలవులు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈనెల 28 వరకు సమస్యలు పరిష్కరించినట్లయితే సమ్మె నిర్వహించక తప్పదని ప్రభుత్వానికి తెలుపుతున్నామన్నారు. ఈ ధర్నాలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్, నాయకులు భాగ్యలక్ష్మి, స్వరూప, భారతి, పవిత్ర, కవిత, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటిన రెంజల్ మండల సర్పంచుల ఫోరం

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోటి సర్పంచ్‌కు రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం

రెంజల్:

ఆపదలో ఉన్న తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచి రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న కిసాన్ తండా గ్రామ సర్పంచ్ విజయ్‌ను రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యులు పరామర్శించారు.విజయ్ వైద్య చికిత్సకు అధిక ఖర్చులు అవుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి రెంజల్ మండల సర్పంచుల ఫోరం తరఫున రూ.1,50,000 (లక్షా యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి సహాయం అవసరమైనా తమ వంతు సహకారం అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.అదేవిధంగా జిల్లా సర్పంచుల ఫోరం సభ్యులతో మాట్లాడి వారి తరఫున కూడా మరింత ఆర్థిక సహాయం అందించేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కష్టకాలంలో తోటి సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న తోటి సర్పంచ్‌కు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన రెంజల్ మండల సర్పంచుల ఫోరం సభ్యుల సేవా దృక్పథంపై పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లోమండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు లచ్చావార్ సుహాసినినితిన్ ఫోరం అధ్యక్షులు సువాసిని నితిన్ ఆయా గ్రామాల సర్పంచులు యోగేష్, బాను చందర్, మాధవ్, మల్లేష్, రాజు,, కార్తీక్ యాదవ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



తొర్తి మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, నవంబర్ 14:

మండలంలోని తొర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుండ నవీన్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నవీన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల, గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- మెడికల్ వర్కర్ ఎంప్లాయిస్ యూనియన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు సుప్రీంకోర్టు జీఓ ప్రకారం కనీస వేతనం 26,000/- ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఏఐటీయూసీ అనుబంధ సంఘం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, డివిజన్ కేంద్రాల్లో కనీస వేతనము జీవో నెంబర్ 60 ప్రకారము ప్రభుత్వము పాటించకుండా కనీస వేతనాలు సుప్రీంకోర్టు జీఓ ప్రకారం 26000 ఇవ్వాలని అదేవిధంగా జాతీయ పండుగ సెలవులు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ, పగడుగు సెలవులు ముందుగా అమలు చేయాలని పని భద్రత కల్పించాలని గత మూడు నాలుగు సంవత్సరాలుగా కాంటాక్ట్ వ్యవస్థ కార్మికులకు కనీస వేతనాలు పెంచకపోవడం నిత్యవసర బియ్యం ఉప్పు పప్పు ఇతర నిత్యావసర ఇతర అనేక ధరలు పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము కార్మికులను చిన్నచూపు చూస్తున్నారని కనీస వేతనము సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఒక మనిషి బతకడానికి 26 వేల రూపాయలు ఇవ్వాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐని పగడుగు ముందుగా అమలు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు గంటపాటు ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు పి బాలరాజ్, జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎండి రఫీక్. పాజియా దశరథ్, ప్రవీణ్, రమేష్, సునీత, పాజియా, భాస్కర్, దశరథ్ ,అజయ్, లక్ష్మి, మమత, లావణ్య, ప్రవళిత, వాసవి, పద్మ, జమున, వెంకటలక్ష్మి, పూజ లావణ్య లక్ష్మి శ్యామల రాములు రాజయ్య రమేష్ మమత రాజు సత్యం అర్జున్ హరీష్ అజయ్ వెంకటేష్ శ్రావణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూకి ఘన నివాళులు

- ఈ నెల 19 నుండి ఇందిరమ్మ ఆరోగ్యభీమ ప్రారంభం

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :



భారతదేశ మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మేయర్ ఉమారాణి లతో కలిసి నెహ్రూ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణలు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ ఉన్నతమైన కుటుంబంలో పుట్టిన వ్యక్తి అని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ తో కలిసి పాల్గొని బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని, ఆ పోరాటంలో 9 సంవత్సరాలు జైలు వెళ్లి జైలు జీవితం గడిపారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో 20 గ్రామాలకు కరెంటు ఉండేదని, రవాణా వ్యవస్థ గాని, మౌలిక సదుపాయాలు గాని, ఆర్థిక వ్యవస్థ గానీ చిన్నబిన్నంగా ఉండేవని వీటిని నెహ్రూ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. దేశంలో అన్ని గ్రామాలకు కరెంటు, రోడ్లు ఉన్నాయంటే అది నెహ్రూ తీసుకువచ్చిన సంస్కరణల వల్లనే అని, వ్యవసాయ రంగంలో విదేశాల నుండి విత్తనాలు తీసుకువచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని, విద్యారంగంలో ఐఐటివంటి వ్యవస్థను తీసుకువచ్చారని, నెహ్రూకి పిల్లలంటే ఎంతో మక్కువ కాబట్టి ఆయన జయంతి రోజును బాలల దినోత్సవంగా పురస్కరించుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందరూ కలిసి రాష్ట్రంలో ఇందిరమ్మ ఆరోగ్యభీమ పథకం ప్రారంభించడం జరుగుతుందని దీని ద్వారా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా పథకం అమలవుతుందని అన్నారు. ఇప్పటివరకు ఇలాంటి పథకం దేశంలో ఎక్కడ లేదు అని??ఈ పథకం ద్వారా రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 18 లక్షల కుటుంబాలకు బీమా పథకం వర్తిస్తుందని??జిల్లాలో 4 లక్షల 51 వేల 188 కుటుంబాలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. గతంలో రైతు కుటుంబాలకు మాత్రమే బీమా పథకం ఉండేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆరోగ్య బీమా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ఎఐసిసి కో ఆర్డినేటర్ గన్ రాజ్, జిల్లా కోశాధికారి భక్తవత్సలం, ఉపాధ్యక్షులు కొడపు శరత్ కుమార్, రత్నాకర్ గౌడ్, తారా చాంద్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.



బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

మండలవ్యాప్తంగా ఘనంగా బాలల గ్రామసభలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విద్యార్థులు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)



బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, వారి ఉజ్వల భవిష్యత్తుకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి గ్రామంలో శుక్రవారం బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పాఠశాలల్లో, గ్రామాల్లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నిర్భయంగా సభలో ప్రస్తావించారు. ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, రక్షణకు ప్రాధాన్యతనిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. బాలల దినోత్సవానికే పరిమితం కాకుండా భవిష్యత్తులోనూ క్రమం తప్పకుండా బాలల గ్రామసభలు నిర్వహించి, పిల్లల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడపా శ్యామ్, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు, ఉపాధ్యాయుల బృందం, వివిధ శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవ వేడుకల్లో అలరించిన ఇంద్రజాల ప్రదర్శన

మ్యాజిక్‌తో చిన్నారులకు మంచి అలవాట్లపై అవగాహన కల్పించిన రంగనాథ్

ప్రజాజ్యోతి,నిజామాబాద్:



పట్టణంలోని రఘు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యూట్ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ఆవరణలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంది. జాదూ యుగంధర్ రంగనాథ్ ప్రదర్శించిన అద్భుతమైన మ్యాజిక్ విన్యాసాలతో పాఠశాల ప్రాంగణం పిల్లల చప్పట్లు, కేరింతలతో మార్మోగింది.ఈ సందర్భంగా రంగనాథ్ తన ఇంద్రజాల విన్యాసాల ద్వారా చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ, విద్య ప్రాముఖ్యతను వివరించారు. బాగా చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెబుతూ రూపాయల వర్షం కురిపించి పిల్లలను ఆశ్చర్యపరిచారు. ఖాళీ ఫోటో ఫ్రేమ్‌లో క్షణాల్లో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రాన్ని ప్రత్యక్షం చేయడం, నాలుగు రంగుల సిల్క్ వస్త్రాలను రెండు పెద్ద రంగుల పూలుగా మార్చడం వంటి విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలు, కూల్‌డ్రింక్స్ తీసుకోకూడదని మ్యాజిక్ ద్వారా పిల్లలకు జాగ్రత్తలు సూచించారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. విభిన్నమైన ఇంద్రజాల విన్యాసాలతో చిన్నారులను అలరించడంతో పాటు వారిలో చైతన్యం నింపిన రంగనాథ్‌ను రఘు నేతృత్వంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేయాలి

క్యాసంపల్లి తండాలో ఘనంగా బాల గ్రామసభ నిర్వహణ విద్య, ఆరోగ్యం, పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)





బాలల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో శనివారం బాల గ్రామసభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు, వారి హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై చర్చించారు. విద్యార్థులు తమకు ఎదురవుతున్న సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా చూడాలని సూచించారు.బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే బాల గ్రామసభల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాలల సమగ్ర అభివృద్ధికి గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పద్యాల బృందం, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, సుకన్య ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను ప్రపంచానికి పరిచయం చేస్తాం

- దొడ్డి కొమురయ్య జీవిత సినిమా నిర్మాణం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

వెయ్యి మంది బహుజనులతో సినిమా నిర్మాణానికి సన్నాహాలు ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ డైరెక్టర్ మహాలంక సేనాపతి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్క యోధుడి చరిత్రను ప్రపంచానికి పరిచయం చేయడమే తమ లక్ష్యమని ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ డైరెక్టర్ మహాలంక సేనాపతి తెలిపారు. శనివారం కామారెడ్డి రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొడ్డి కొమురయ్య సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ సినీ పరిశ్రమలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారి ఆధిపత్యం కొనసాగుతోందని,దీంతో తెలంగాణ సాయుధ పోరాట యోధులకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కళాకారులకు సినీ పరిశ్రమలో తగిన అవకాశాలు కల్పించడం లేదన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ సినిమాను పూర్తిగా బహుజనుల భాగస్వామ్యంతో నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించామని, రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఒక్కో జిల్లాకు 32 మంది చొప్పున మొత్తం వెయ్యి మంది సహ నిర్మాతలను భాగస్వాములుగా చేర్చుకోనున్నట్లు తెలిపారు.గొర్రెల కాపరిగా జీవనం సాగించిన దొడ్డి కొమురయ్య తన ప్రజల హక్కుల కోసం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని ఈ సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించనున్నామన్నారు.తాను గత 23 సంవత్సరాలుగా కెమెరామెన్‌గా పనిచేస్తున్నానని సేనాపతి తెలిపారు. 2018లో ఒక వ్యాసం చదువుతున్న సమయంలో ఈ యొక్క ఆలోచన వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా వేముల బలరాం, పుట్నాల శ్రీనివాస్, చైర్మన్ గా పసులది బాలమణి వ్యవహరించనున్నారు. కార్యక్రమంలో భాగంగా 32 మంది సహ నిర్మాతలకు శాలువాలు కప్పి సన్మానించారు. కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షుడు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు సబ్బానీ కృష్ణహరి, దోమకొండకు చెందిన సోమయ్య సహ నిర్మాతలుగా చేరారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డితో పాటు కరీంనగర్, సిరిసిల్ల, గోదావరిఖని ఆయా ప్రాంత వాసులు పాల్గొన్నారు.



ఏర్గట్ల సంఘ భవనాలకు 8 లక్షల నిధులు మంజూరు

అభివృద్ధి నిధుల పనులను ప్రారంభించిన నాయకులు

ప్రజాజ్యోతి,ఏర్గట్ల:

మండల కేంద్రంలోని పద్మశాలి, మాదిగ సంఘాల భవనాల అభివృద్ధికి మాజీ రాజ్యసభ సభ్యుడు కె.ఆర్. సురేష్ రెడ్డి నిధుల నుంచి రూ.8 లక్షలు మంజూరు చేయించి సహకరించిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి రెండు సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.పద్మశాలి సంఘ భవనానికి రూ.4.50 లక్షలు, మాదిగ సంఘ భవనానికి రూ.3.50 లక్షలు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణానందం, సర్పంచ్ కోలిపాక ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుడు నరసయ్య, సొసైటీ మాజీ చైర్మన్ నేరెళ్ల లింగారెడ్డి, నరేందర్, ఈరపట్నం నరేష్, గడ్డం మోహన్, బద్దం ప్రభాకర్, సంఘం ఆనంద్, సున్నం నడిపి గంగయ్యతో పాటు రెండు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు రంధ్రం పంట పొలాలకు మళ్లించిన ఇద్దరిపై కేసు నమోదు

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 14




నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో ఖారేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు అక్రమంగా రంధ్రం చేసి, ఆ నీటిని తమ పంట పొలాలకు మళ్లించుకున్నారు.ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను దెబ్బతీయడమే కాకుండా, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించి, ప్రజలకు అందాల్సిన తాగునీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయంపై మిషన్ భగీరథ శాఖకు చెందిన సంబంధిత ఇంజనీర్ భీంగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు ఆధారంగా సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.ప్రజలకు అందాల్సిన తాగునీటిని అక్రమంగా వినియోగించడం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని భీంగల్ పోలీసులు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పెద్ద చెరువుని మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి జిల్లా బిబిపేట్ పెద్ద చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నిధులు బిబిపేట చెరువు కు మరమ్మతులు చేపట్టాలని. నిధులు వెంటనే మంజూరు చేసి చెరువు కట్ట పైన ఈత చెట్లు మామిడి చెట్లు సీత పలం ఈత చెట్లు జామ చెట్లు నేరేడు చెట్లు వివిధ రకాల చెట్లు నాటి, కొత్తగా మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పడైనాక ఇవన్నీ చేయాలని అలాగే పార్కు లాగా కట్టపైన చిన్నపిల్లలకు ఆటవస్తులు ఆడుకోవడానికి జిమ్ము వస్తువులు వాకింగ్ వస్తువులు రెస్టు తీసుకోవడానికి సమ్మతమైన సిమెంటు కుర్చీలు ప్రభుత్వం ఇలా కల్పించాలని మారుమూల ప్రాంతమైన ఈ చెరువు గొలుసు కట్టి చెరువును గత నైజాం ప్రాంతాల నుండి ఈ చెరువు 500 పై చిలుకు ఎకరాల ఉన్న ఈ చెరువు ఒక టీఎంసీ వాటర్ ఉంటుంది. కావున ఈసారి ఏలినో ప్రభావం వల్ల ఈ చెరువుల నుండి ఏడు గ్రామాల ప్రజలకు రైతులకు వెయ్యి ఎకరాల పైచిలుకు ఈ చెరువు మీద ఆధారపడి ఉన్న గ్రామాలు ఉప్పరపల్లి, ఇస్సానగర్, తుజాల్పూర్, బిబిపేట్, యాడారం, మల్కాపూర్, మాందాపూర్, జనగామ, బిబిపేట్ టౌన్ ఈ చెరువు నుండే పార్కంరావడం జరుగుతుంది. కావున ఈ చెరువుకు మరమతు లూ లేకుండా గత సంవత్సరా మల్లన్న సాగర్ నుండి లిప్టు ద్వారా బిబిపేట చెరువు నీళ్లు అందిస్తామని ప్రభుత్వాలు ఏవి..? హామీలు ఇచ్చిన ఇప్పటి వరకు ఏ హామీ కూడా నిలబెట్టుకోకపోకపోయింది. కావున ఇప్పటికైనా గత సంవత్సరంలో పదిహేను సంవత్సరాల కింద కాంగ్రెస్ పార్టీ మల్లన్న సాగర్ నుండి లిప్ట్ ఇరిగేషన్ వాళ్ళతో మాట్లాడి బిబిపేట చెరువును నింపుతా అని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఇప్పటివరకు బిఆర్ఎస్ వచ్చిన కూడా హామీలను పక్కన పెట్టి ఇప్పటికి చెరువును కనీసం పట్టించుకున్న నాథుడు లేరని మారుమూల ప్రాంతమైన రైతును మొరపెట్టుకున్న ఎవ్వరు కూడా స్పందించకపోవడంతో ఓట్లు కావాలి కానీ రైతుల సమస్యలు పరిష్కరించాలని. మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు మాట్లాడుతూ రైతులతో మాట ముచ్చట మాట్లాడి ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు కట్టించిన చెరువు కాదు ప్రాజెక్టులు ద్వారా నిలిపివేసిన చెరువు కాదు కావున నైజాం నుండి ఉన్న చెరువు బీబీపేట చెరువు అయిన ఆయకట్టు చెరువులు కాకుండా గొలుసు కట్టు చెరువు కావున ప్రత్యేక దృష్టి పెట్టాలని. ప్రభుత్వం ఈ చెరువు నిండితే అన్నదాతలకు ఎంతోమందికి బోలె మీద ఆధారపడకుండా చెరువు నిండడం వల్ల వేల వేల ఎకరాల ఉన్న తాగు భూమి ఈ చెరువు నిండడంతో రైతులకు ఎంతో ప్రభుత్వం ఆదుకుంటుందని కొరివి నర్సింలు ఒక ప్రకటనలో తెలిపాడం జరిగింది.





ఆట మైదానంలో ఆకతాయిలను నియంత్రించండి

- స్థానిక ఎస్సై కి వినతి పత్రం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ప్రాంగణంలో ఆకతాయిలు చిల్లర వేషాలు వేస్తూ సిగరెట్లు, బీడీలు, అదేవిధంగా మద్యం సేవించడం లాంటి కార్యకర్తలకు పాల్పడుతున్న సందర్భంగా ఈ యొక్క ఆకతాయిల నుండి గ్రౌండ్ ప్రాంగణాన్ని కాపాడాలని అదేవిధంగా గ్రౌండ్ ప్రాంగణంలో క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా వివిధ గ్రామాల సమస్యలకు సంబంధించిన పంచాయతీలు ఈ యొక్క గ్రౌండ్ మైదానంలో అనుమతులు ఇవ్వకుండా క్రీడా ప్రాంగణాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ టి. మురళికి శనివారం విద్యార్థులు క్రీడాకారులు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో 5:30 బ్యాచ్ సిబ్బంది గురుజ కుంట స్వామి, రేకుల బాలరాజు, ఆకుల సుధాకర్ గౌడ్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.



వణుకుతున్న తెలంగాణ.. ముసురుతున్న రోగాలు

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- వాతావరణ మార్పులతో స్థైర విహారం చేస్తున్న వైరస్‌లు
- జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులతో ప్రజలు
- మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి..?
- ఉంటుందన్న వాతావరణశాఖ
- జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్య నిపుణులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)

తెలంగాణను చలిపులి వణికిస్తోంది. భానుడి భగభగలు మాయమై..! ఎముకలు కొరికే చలి పంజా విసురుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో 'చలి జ్వరం' ఇంటింటినీ పలకరిస్తోంది. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన ఈ మార్పులతో వైరస్‌లు స్థైరవిహారం చేస్తున్నాయి.ఫలితంగా ప్రతి ఇంటా జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పుల బాధితులు కనిపిస్తున్నారు. రానున్న మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది.సాధారణంగా మన శరీర ఉష్ణోగ్రతను మెదడులోని 'హైపోథాలమస్' గ్రంథి నియంత్రిస్తుంది. అయితే, బయట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోతే శరీరంలోని ఉష్ణ నియంత్రణ వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో పలుచోట్ల ఉష్ణోగ్రతలు 5 నుంచి 13 డిగ్రీల మధ్యే రికార్డవుతుండటంతో బాడీ మెకానిజం దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి బీపీ పెరగడం, తద్వారా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చలి నుంచి ఉపశమనం కోసం 'రెండు పెగ్గులు' వేయడం పరిష్కారం కాదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మద్యం తాగేటప్పుడు రక్తనాళాలు వ్యాకోచించి శరీరానికి తాత్కాలికంగా వెచ్చదనం లభించినప్పటికీ, ఆ తర్వాత ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా పడిపోతే, అది 'హైపోథెర్మియా' వంటి ప్రాణాంతక స్థితికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. రోజంతా గోరువెచ్చని నీటినే తాగాలని, ఇది గొంతు సమస్యలను దూరం చేయడమే కాకుండా శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచుతుందని చెబుతున్నారు.

బయటకు వెళ్లేటప్పుడు స్వెట్టర్లు, మఫ్లర్లు, గ్లౌజులు తప్పనిసరిగా ఉపయోగించాలని, ముఖ్యంగా ముక్కు, చెవుల ద్వారా చలి గాలి లోపలికి వెళ్లకుండా జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. శ్వాసకోశ సమస్యలున్న వారు రోజుకు రెండుసార్లు ఆవిరి పడితే ఊపిరితిత్తులకు ఉపశమనం లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి తాజా ఆకుకూరలు, పండ్లు, ప్రోటీన్లతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, ఆస్తమా రోగులు ఈ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, తెల్లవారుజామున, అర్ధరాత్రి వేళల్లో ప్రయాణాలు మానుకోవడం ఉత్తమమని, చలి తీవ్రత పెరిగే కొద్దీ బ్యాక్టీరియా విజృంభణ కూడా పెరుగుతుంది కాబట్టి స్వల్ప లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు.





బాలల హక్కుల పరిరక్షణకు బాల గ్రామసభలు దోహదం

విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి

రాఘవపూర్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)

బాలలే దేశ భవిష్యత్తు, వారి హక్కులను కాపాడుతూ, విద్యా, వైద్య, సామాజిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పలువురు పేర్కొన్నారు. బాలల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో బాల గ్రామసభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు బాల గ్రామసభలో ఉత్సాహంగా పాల్గొని తమకు ఎదురవుతున్న సమస్యలు, పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు, విద్యకు సంబంధించిన అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చే అవకాశం కల్పించారు. బాలల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం, వారి హక్కులపై అవగాహన కల్పించడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం బాల గ్రామసభల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, రక్షణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలలపై వివక్ష వంటి సామాజిక సమస్యలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు తమ సమస్యలను నిర్భయంగా చెప్పుకునే వాతావరణం కల్పించాలని, వారి అభిప్రాయాలను గౌరవించాలని తెలిపారు.బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ గ్రామసభ విద్యార్థుల్లో చైతన్యం నింపడంతో పాటు గ్రామాభివృద్ధిలో బాలల భాగస్వామ్యానికి ప్రాధాన్యతను తెలియజేసింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, ఉపసర్పంచ్ నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి లత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వినోద్, అంగన్వాడీ టీచర్ పద్మ, వీవోఏ లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967